# రసమిస

## అడల్ట్స్ ఓన్లీ కథ!

**నంద చైతన్య**

గదిలో వెలుగుతోన్న నీలి ంగు బల్బు జాలిగా వారి ద్దరి వైపూ చూస్తోంది.

డబుల్ కాట్ బెడ్ వారిద్దర నిశ్శబ్దాన్ని తనలో నింపుకొని మూగగా వుంది.

'ఒక్కసారి సారీ అని చెప్తే అత సొమ్మేం పోయింది' అనుకొందామె తన మనసులో.

'ఇటు తిరిగితే సారీ చెప్పి అక న చేర్చుకోనూ' తనలో తాను అనుకున్నాడతను.

గడియారం పన్నెండు గంటల కొట్టింది. ఆమె నిద్రలోకి జారిపోయింది... అతను కూడా. రసికతను కోల్పోయిన ఆ రాత్రి ఓ పెట్టూర్పు వదిలి కాలగర్భంలో కలిసిపోయింది.

ఒకో రాత్రి.



రెండో రాత్రి.

మూడో రాత్రి.

పెళ్ళయిన మూడు నెలల కాలంలోనూ నెలలో వచ్చే ఆ మూడు రోజులు తప్ప రస యుద్ధానికి ఎగనామం పెట్టని ఆ జంట అలా నిర్లిప్తంగా ఉండిపోవటం చూసి మధనపడ్డ

పుష్పబాణుడు లాభం లేదంటూ చెరు వింటి నారి సారించి, పదును పర్రున పుష్పబాణా వదిలే శాడు. బాణాల తాకిడికి మరీ తట్టుకోలేని పుట్టిం దేమో- 'ఆమె'లోపలి సీరు ఆవిరైపోగా... తులోంచి ఎక్కిళ్ళు పుట్టుకొచ్చాయి. 'హెక్ హెక్' మ నోన్న అతని ఒళ్ళను మాసిందామె.

ఆమె మంచం మీద నుండి హడావుడిగ లేచి వంటగదిలోకి వెళ్ళి ఫ్రిజ్‌లోంచి మంచినీళ్ళు తెచ్చి చ్చింది.

గబగబా మంచినీళ్ళు తాగి 'థాంక్స్' అ డు ఖాళీ గ్లాసును అందిస్తూ.

ఆమెలో కోపం మరికాస్త పెరిగింది.

'హు' అని గ్లాసు లాక్కొని గబగబా వంట గదిలోకి వెళ్ళిందామె.

తను చేసిన తప్పు అర్థమైందతనికి.

ఏ 'థాంక్స్' వల్లనైతే... ఈ ప్రచ్ఛన్న పోరాటం జరుగుతోందో తిరిగి అదే 'థాంక్స్' చెప్పాడు.

ఆమె మంచం రెండో వైపు చేరి అటు తిరిగి పడుకోబోతున్నప్పుడు అతనిక ఆగలేక ఆమె చేతిమీద తన చేతిని వేసి ''ఇంకెన్నాళ్ళిలా?'' అన్నాడు.

అతని చేతి స్పర్శకేనేమో ఆమెలోని పట్టు మెల్లగా సడిలిపోసాగింది.

అయినా పైకి బింకాన్ని ప్రదర్శిస్తూ చేతిని వెనక్కి లాక్కోవాలని చూసింది.

అతనామె ప్రయత్నాన్ని ఫలించనివ్వలేదు. ఆమెను తన వైపు లాక్కున్నాడు.

''ఊహూ'' అంటూనే అతని గుండెల మీద వాలిపోయింది.

బెడ్ లాంప్ బుగ్గల్లో సిగ్గుల నిగ్గులు తేలాయి.

డబుల్ కాట్ బెడ్ ముచ్చట్లు తాళాలు మ్రోగించింది.

రాత్రి రసరమ్యమయ్యింది.

శృంగార రణరంగాన అలసిన అతడు ఆమె చెవిలో చిలిపిగా, మెల్లిగా 'థాంక్స్' అన్నాడు.

అంతే...

ఆమెలో ఎక్కడలేని ఉక్రోషం పొడుచుకొచ్చింది.

అతన్ని మంచానికి అదిమి పట్టి బుగ్గ మీద గట్టిగా కొరికింది.

''అబ్బా'' అని బాధగా అరచి ఆనందంగా నవ్వాడతను.

అతని పేరు మురళి. ఆమె అతని జీవన సరళి, పేరు పూర్ణిమ.

★ ★ ★

ఆఫీసులో అడుగుపెట్టిన దగ్గర్నుండీ కర్చీఫ్‌ను కుడి బుగ్గ మీద ఆనించుకొని

కూర్చొన్న మురళి వైపు చూస్తూ ''ఏం(ట బుగ్గ మీద సెగ్గడ్డ అయ్యిందా, లేక ఏదైనా ఆశ కురుపా?'' అంటూ అడిగాడు అనం

''లంచ్ అవర్లో చెపుతాన్లే'' అని తన లో మునిగిపోయాడు మురళి. లంచ్ అవర్లో నిశ్శబ్దంగా భోజనం చేస్తూ వున్న రళిని మళ్ళీ అడిగాడు అనంత్.

''ఇంకా ఆ బుగ్గ మీద కర్చీఫ్‌ని తీయ ' అని.

''ఇన్‌ఫెక్షన్'' మెల్లగా చెప్పాడు మురళి.

''మరి లంచ్ అవర్లో చెపుతానన్నావ్. 'ఇన్‌ఫెక్షన్' రీజన్ అపుడే చెప్పచ్చు కదా'' అన్నాడు అనంత్ కాసింత విసుగ్గా.

''ఇది ఆడవాళ్ళకుండే చీరల ఇన్‌ఫెక్షన్ రణంగా వచ్చిన కురుపు'' చెప్పాడు మురళి.

అర్థం కానట్టు చూశాడు అనంత్.

''మరీ క్వశ్చన్ మార్కులా మొహం పె కురా. అసలు విషయం ఏమిటంటే...'' ఆసక్తిగా ముందుకు వంగాడు అనంత్. ము చెప్పసాగేడు.

''పూర్ణిమ చీర కొనుక్కుంటానని అం 'సరే' పదమని సరదాగా అలా వెళ్ళాం''

''నచ్చిన చీర దొరకలేదా'' ఆత్రుతగా గాడు అనంత్.

''చెప్పేది విను. నచ్చిన చీర దొరక్కపో నికేం బ్రహ్మాండంగా దొరికింది. కాకపోతే దాని ఖరీదు వేలల్లో వుంది''

''మరింకేం? కొనిచ్చెయ్యాల్సింది''

''పర్సు బరువు తక్కువ. అందునా ప చీర ముసలాళ్ళకి కానీ, నీకు ఎందుకూ? అన్నాను. మూతి ముడిచ కొంది. మరో చీర సెలెక్ట్ చేసుకో అన్నాను. ఏమీ అక్కర్లేదు అం ూ విసవిసా నడుకుని బయటకొచ్చేసింది. నేను కాస్త చి చ్చి 'థాంక్స్' అన్నాను. ఆ 'థాంక్సే' నా కొంప చింది. ఇంటికి వచ్చేటప్పుడు ఆటో ఎక్కుదామన్నా తనూ 'థాంక్స్' చెప్పేసింది. ఇలా మా మధ్య థాంక్స్ యుద్ధం మొదలై ఆ పూట, ఆ రాత్ స్తు లతో.. '' అంటూ చెప్పడం ఆపాడు ముర

''తర్వాతేమయింది?'' ఆసక్తిగా అడిగా అనంత్.

''నిన్న రాత్రి నిద్రలో ఎక్కిళ్ళు వచ్చాయి తను మంచి నీళ్ళు ఇచ్చినప్పుడు మళ్ళీ 'థాం చెప్పాను. దాని ఫలితమే ఇదీ'' అంటూ బుగ్గ మీద కర్చీఫ్‌ను తొలగించాడు మురళి.

''బాప్‌రే'' అన్నాడు అనంత్ అపరిమితా ర్యానికి లోనౌతూ.

''టి.టి. ఇంజక్షన్ చేస్తూ డ్బాక్టర్ కూడా లాగే అన్నాడు'' క్యారేజీ క్లోజ్ చేస్తూ చెప్పాడు ము

''పాపం చెల్లెమ్మకు అంత కోపం వచ్చింద వే నువ్వెంత ఏడిపించి వుంటావో అర్థమౌతుంది నీ, ఆ చీర కొంటున్నావా లేదా?'' అడిగాడు అనంత్

''తన బర్త్‌డేకి సర్‌ప్రైజ్ గిఫ్ట్‌గా ఇద్దామనుకుంటు న్నాను'' చెప్పాడు మురళి.

★ ★ ★

ఎర్రగా కందిపోయిన బుగ్గపైన ఆయింట్ మెంట్ రాస్తూ ''సారీ'' అంది పూర్ణిమ.

''ఎందుకో?'' అన్నాడు మురళి.

''నేనా పాడు పట్టుచీర అడగటంవల్లే ఇదంతా జరిగింది. ఇంకెప్పుడూ అంత ఖరీదున్న చీర కొనమని అడగను'' అంది మెల్లిగా పూర్ణిమ.

''నా ఉద్దేశ్యం ఖరీదు కాదు పూర్ణిమా. మరీ వయసు పెరిగిపోయిన వాళ్ళు కట్టే నేలాంటి ఆ రంగు పట్టుచీర..'' అతని మాటల్ని మధ్యలో ఆపుచేస్తూ

''పెళ్ళయిపోయిందంటే పెద్దయి పోయినట్టు కాదూ'' అంది పూర్ణిమ.

''ఎంత పెద్దదానివయిపోయావో నాకు తెలీదూ'' కొంటెగా అన్నాడు మురళి.

''ఛీ, పొండి'' అంటూ అతని వైపు ఒదిగిందామె.

అవకాశాన్ని జారవిడుచుకొనే వాడు కాదు, మురళి.

అతని నడుం చుట్టిన ఆమె చేతులు, ఆమె భుజాన్ని గట్టిగా హత్తుకొన్న అతని చేతులు, మంచంపైన వాలిన తనువులు, అలసిన గుండెల వేడి నిట్టూర్పులు, చిరు చెమటల జడివాన.. వెన్నెలమ్మ ఒళ్ళో వాలిపోయిన చందమామ.

మబ్బులన్నీ చెదరిపోయి ఆకాశం నిర్మలంగా వుందనుకొనే సమయానికి, కారు మేఘంలా వచ్చింది సుబ్బ

మ్మత్త మర్నాడు ఉదయాన.

## బుల్లితెరపై శ్రీదేవి

ప్రసిద్ధ బాలీవుడ్ తారలకి కూడా బుల్లితెరమీద బిడా మోజు ఏర్పడుతోంది. బిగ్ బి అమితాబ్ తర్వాత ఛోటేబాబూ గోవిందా, అనుపమ్ ఖేర్, మనీషా కొయిరాలా, సొనాలీ బెంద్రే వంటి పేర్లు బుల్లి తెరతో ముడిపడి కనిపించడం మనకి తెలిసిందే. ఇప్పుడీ లిస్టులో శ్రీదేవి పేరు కూడా చేరుతోంది. 104 భాగాల ఒక సీరియల్‌లో శ్రీదేవి నటించబోతున్నదనీ, మరికొంత మంది బాలీవుడ్ స్టార్స్ ఈ సీరియల్‌లో నటించబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.

-భాస్కర సుంకర



మురళీ వాళ్ళ ఎదురింటా విడ సుబ్బమ్మ.

''ఏమిటే అమ్మాయ్, అబ్బాయ్ ఉదయం ఆఫీసుక వెళుతున్నప్పుడు చూశాను బుగ్గ మీద ఆ గాటేమిటే?'' అంటూ పలుకరించింది పూర్ణిమను.

పూర్ణిమకు చెప్పక తప్పింది కాదు.

మురళి- అనంత్‌కు చెప్పినట్టే 'థాంక్స్ యుద్ధం' అంతా చెప్పి మంచినీళ్ళిచ్చినప్పుడు థాంక్స్ చెప్పినందుకు గాను బుగ్గ కొరికేసినట్టుగా చెప్పింది పూర్ణిమ.

''అయ్యో పిచ్చినాతల్లీ! ఎంత అమాయకురాలివే నువ్వు- పెళ్ళయి పట్టుమని మూడు నెలలైనా కాలేదు. అపుడే నీ కోరికను అతనలా 'నో' అనేస్తుంటే కనీసం బాధపడకుండా అతన్ని బాధపెట్టానని అనుకొంటున్నావా. ఈ మగాళ్ళు ఇంతేనమ్మా. తమ మాట నెగ్గటానికి ఎలాంటి ఎత్తులైనా వేస్తుంటారు'' తాను చెప్తున్న మాటలు సరిగా వింటోందో లేదోనని పరీక్షగా పూర్ణిమ మొహం వైపు చూసి తిరిగి మొదలు పెట్టింది.

''ఏం? జీతం ఆమాత్రం సంపాదించటం లేదూ? మీ పుట్టింటి వారి తరఫు

నుంచి ఆమాత్రం తీసుకోలేదూ?'' బొట్లు బొట్లుగా సుబ్బమ్మత్త నోటినుంచి జారిపడుతోన్న విష బిందువులు పూర్ణిమ మనసును కలుషితం చేయటం మొదలుపెట్టాయి.

సుబ్బమ్మత్త ఓ గిన్నెడు పంచదార అప్పుగా పట్టుకుపోతూ, ''జాగ్రత్తగా వుండవే వెర్రి పిల్లా'' అంటూ వెళ్ళిపోయే సమయానికి పూర్ణిమ మనసులో ఒకే ఒక ఆలోచన- 'ఆరోజు రాత్రి మురళికి వచ్చిన ఎక్కిళ్ళు నిజంగా వచ్చినవా, లేక తనకు తాను కల్పించుకొని మమ్ము ఆకర్షించి, లొంగదీసుకొని...' తల విదిలించి ఆలోచనా భారం నుండి ఆమె తేరుకొనే సరికి సాయంత్రం ఐదయ్యింది. మేఘాలు కమ్ముకొన్నప్పుడు సూర్యుడు కాంతిని కోల్పోవటం, అనుమాన బీజాలు మొలకెత్తినప్పుడు ఆలోచనా శక్తిని కోల్పోవడం లోక సహజం.

★ ★ ★

వంట గది వద్ద బెడ్రూంలోకి అడుగు పెట్టేసరికి మురళి మంచి హుషారు 'మూడ్'లో వున్నాడు. గోడగడియారం పదకొండు గంటల్ని చూపిస్తోంది.

''మగాళ్ళే ఇంతే!'' సుబ్బమ్మత్త గొంతు పూర్ణిమ చెవిలో మార్మోగుతోంది.

''ఏమిటో ఈరోజు మరింత అందంతో మెరిసిపోతోంది నా..'' ఆమె దగ్గరకు

## తల్లి చాటు బిడ్డ

**రెక్కలొచ్చే వరకే పక్షులు మరొకరిపై ఆధారపడతాయి. ఓ వయసొచ్చాక పిల్లలు పెద్దవారిని మునుపటిలా అంటిపెట్టుకుని వుండరు. అయితే ఈషా డియోల్ మాత్రం ఇందుకు మినహాయింపు. 'నాతుమ్ జానో నా హమ్ ' సినిమా తరువాత ఎక్కడ ఫంక్షన్ జరిగినా ఈషా తల్లితో సహా ప్రత్యక్షమవుతోంది. ఈ సినిమాలో ఆమె ధరించిన దుస్తుల్ని వేలం వేయడానికి పాంటలూన్ షోరూంకి వచ్చిన ఈషా పక్కన ఆమె తల్లి హేమమాలిని దర్శనమిచ్చింది.**



మెం ఆమెను తన వైపు హత్తుకోబోయాడు మురళి.

మొహమాటంగానూ, ఒడుపుగానూ తప్పించుకొంది పూర్ణిమ.

''మొగాళ్ళకు ఆ యావ తప్పితే మరో ధ్యాస వుండదు'' సుబ్బమ్మత్త హోరు.

''ఈ రోజు నాకు వంట్లో బాగా లేదు- చెప్పా'' అంది పూర్ణిమ అతని మొహంలోకి పరిశీలిస్తూ.

''ఏం, ఏమయ్యింది?'' ఆదుర్దాగా దగ్గరకొచ్చి నుదుటిపైన చేయి వేస్తూ అడిగాడు మురళి.

''వాళ్ళు మహా నటులు'' సుబ్బమ్మత్త గొంతు పూర్ణిమ చెవిలో వినిపిస్తోంది.

''గుండెల్లో ఉదయం నుంచీ ఒకటే మంట. అసలు ఊపిరి పీల్చటమే కష్టంగా అన్పించింది మధ్యాహ్నం'' వీలైనంత నీరసం నటించేస్తూ అంది పూర్ణిమ.

మురళి ఒక్కసారిగా హడలిపోయాడు. ''ఇదేంటి పూర్ణిమా మరి మధ్యాహ్నమే నాకు ఫోన్ చెయ్యొచ్చుకదా, పోనీ సాయంత్రం, నేను వచ్చిం తర్వాతనైనా చెప్పలేదు. పద పద హాస్పిటల్‌కి వెళదాం'' అంటూ ఆమె చెయ్యి పట్టుకొని లేపబోయాడు.

''ఇప్పుడు ఫర్వాలేదండీ. ఉదయానికి బాగోకపోతే అప్పుడు వెళ్దాం హాస్పిటల్‌కి'' అతనామెకు వేడినీళ్ళు పెట్టటానికి వంట గదిలోకి వెళ్ళాడు.

మనసులో ముసి ముసిగా నవ్వుకొంది పూర్ణిమ. ఆ కంగారూ, అతని ఆత్రుతా నటన అని అనుకోవాలంటేనే ఏదోలా వుంది. ఏమో! మగాళ్ళు మహానటులు.

వేడినీళ్ళు బాగా చల్లార్చి గ్లూజోక్ కలిపి తీసుకు వచ్చి ఇచ్చాడు.

ఆమె గ్లూకోజ్ తాగుతున్న సమయంలోనే అనంత్‌కు ఫోన్ చేశాడు మురళి.

అతని మాటల్ని వింటోంది పూర్ణిమ ''నేను రేపు ఒక్క రోజే సెలవని చెప్పాను. మరో రెండు రోజులు ఎక్స్‌టెన్షన్ చేస్తున్నానని చెప్పు. పూర్ణిమకు వంట్లో బాగోలేదు. రేపు హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళాలి'' అవతల్నుంచి అనంత్ ఏదో అడిగినట్టున్నాడు ''ఇప్పుడు బానే వున్నానంటోంది. ఏమైనా అవసరమైతే ఫోన్ చేస్తాను. వద్దువుగానీ''

మురళి ఆత్రుత చూసి నిజం చెప్పేద్దామన్పించింది. 'ఈ ఫోన్ సంభాషణ కూడా నటనేనేమో!' అన్పించింది పూర్ణిమకు.

అతను దగ్గరకు వచ్చిం తర్వాత ''రేపెందుకు సెలవు పెట్టారు'' అని అడిగింది పూర్ణిమ.

''రేపు నీ బర్త్‌డే కదా. సరదాగా గడుపుదామని'' అతను డ్రాయింగ్ రూంలోకి వెళ్తూ అన్నాడు.

షాక్ అయ్యింది పూర్ణిమ.

తన బర్త్‌డేను గుర్తుంచుకొన్న భర్తను తాను అనుమానిస్తోందా?

పటాపంచలైపోతున్న మబ్బులు.

లోపల్నుంచి గిఫ్ట్‌పాక్‌తో వచ్చాడు మురళి.

''నువ్వడిగిన ఆ పట్టు చీరను, సర్‌ప్రైజ్ చేద్దామని నీకోసం'' చీర పేకెట్ కళ్ళముందు మెరిసి- అది తను కోరుకున్న పట్టుచీరే-

అతని చేతిలో చీరను ఆమె దూరంగా విసిరేసింది.

గాఢంగా- గడ్డిపోచ సుడిగాలిని హత్తుకుపోయినట్టు హత్తుకుపోయింది.

ఆమె కళ్ళ నుంచి నీళ్ళు, కల్మషం పోయిన కుసుమంలా ఆమె మోము.

మనసంతా అతని ముందు పరిచి ''సారీ'' అంది.

''థాంక్స్‌లు పోయి సారీలు మొదలయ్యాయి'' అన్నాడు ఆమెను తన వైపు లాక్కుంటూ మురళి.

గడియారం ఆనందంగా పన్నెండు గంటలు కొట్టింది.

''అలా చూడు'' అన్నాడు మురళి గడియారం వైపు చూపిస్తూ.

''నిముషాల ముల్లు గంటల ముల్లుతో మమేకమైపోయింది నీలా, నాలా''

సిగ్గుతో మరింతగా అతని గుండెల్లోకి ఒదిగిపోయిందామె.

''ఇప్పుడే పుట్టిన బర్త్‌డే బేబీకి జన్మదిన శుభాకాంక్షలు'' అన్నాడతను.

ఆమె మరీ సిగ్గుల మొగ్గయ్యింది. ఆ బుగ్గల సిగ్గు అతన్ని చుట్టేసిన వెచ్చని రగ్గయ్యింది. ☆